ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 91 | మంగళవారం 1-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

**దారిద్య్రరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి**

**హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా**



**సిమ్లా,మార్చి 31:** ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్య్రరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

**- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం - సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ**

**తొలి సమయంహైదరాబాద్,మార్చి31:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు



తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎలాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుం దని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగిం చుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుం దని అన్నారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుం దని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

**స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,మార్చి31:** కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర



కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

**తీరప్రాంత జీవజాలానికి ముప్పు**

**ప్రధానికి రాసిన లేఖను విడుదల చేసి రాహుల్**

**న్యూఢిల్లీ,మార్చి 31:** కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుంది. జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్‌కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించకుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ??ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్‌షోర్ బ్లాక్‌లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**నూతన దుస్తులు, తీపి వంటకాలతో వేడుకలు**





**తొలి సమయం కొత్తగూడ**
ఉమ్మడి కొత్తగూడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం ముస్లింల పవిత్ర రంజాన్ వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థన సందర్భంగ కొత్తగూడ మజీద్ ఏ అర్ఫాత్ అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ సమక్షంలో అంగరంగ వైభవంగా ఈద్ గాలను హంగు అర్బటాలతో ఏర్పాటు చేశారు.

గత నెల రోజుల పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఆదివారం నాటితో ముగియడంతో సోమవారం రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు వేకువ జామున తల స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద అంతా కలిసి ప్రత్యేక ఈదుల్ ఫితర్ నమాజు కై కొత్తగూడ ఈద్ గా చేరుకున్నారు.. మౌలానా ముదస్సిర్ ఖురాన్ పటించి ప్రత్యేక నమాజ్ ఈదుల్ ఫితర్ నమాజ్ పాటించారు.చిన్న, పెద్ద అంతా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అలై బలై చేసుకున్నారు. అక్కడి నుండి నేరుగా ముస్లిం సోదరులంతా ఖబ్రస్తాన్ చేరుకొని సమాధుల వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం తమ తమ ఇళ్లను చేరుకొని తల్లి దండ్రుల ఆశీర్వాదం తీసుకొని కుటుంబ సభ్యులకు, బంధువులకు శుభాకాంక్షలు తెలియజేసి ఇరుగు పొరుగు వారికి తీపి పదార్థాలు పంపించి ఇళ్లల్లో వండిన రకరకాల వంటకాలు కుటుంబ సమేతంగా ఆరగించారు.

ఈ వేడుకల్లో ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో యాకుబ్ పాషాలు,సర్వర్,పాషా, దస్తగిరి,అన్వర్,హైమద్,టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్యక్షులు సల్మాన్ ,ఖాజా,సయ్యద్,తదితరులు పాల్గొన్నారు.





**రాజీవ్ యువ వికాస్ పథకం**

## గడువు పొడిగింపు

**5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన**

**అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్**



**తొలి సమయంహైదరాబాద్,మార్చి31:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

**నాయకత్వ మార్పు తప్పదు**

**మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై సంజయ్ రౌత్**

**ముంబై,మార్చి31:** జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు.



ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**కేంద్రం ప్రభుత్వం మనుషులను చంపి స్వీట్స్ పంచి, డీజే లతో డాన్స్ చేయడం క్రూరత్వానికి పరాకాష్ట**

**అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న**

**తొలి సమయం, మహబూబాబాద్ మార్చి 31:**
ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఏప్రిల్ 8 వ తారీఖున సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాదు లోనీ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ,,చతిస్గడ్ రాష్ట్రంలో ఆదివాసులు పై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ఎన్కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను విస్తాపన గురిచేసి అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుంది అన్నారు బిజెపి పాలనలో మనుషులను చంపి సంబరాలు చేస్తూ డీజేతోడాన్సులు స్వీట్లు పంచుకొని తినటం క్రూరరత్వానికి పరాకాష్ట అన్నారు.గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయి అన్నారు ప్రశ్నించే శక్తులను వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ వివిధ రకాల తప్పుడు కేసులు ఇరికించి జైలల్లో పెడుతున్న పరిస్థితి నేడు జరుగుతుంది అన్నారు మధ్య భారత దేశంలో ఆదివాసి ప్రాంతాలను సైనికీకరణ గురి చేస్తూ పెద్ద ఎత్తున మిలిటరీ క్యాంపులు నిర్వహిస్తూ హింసను సృష్టిస్తుంది అన్నారు ఏడుగురికి ఒక సైనికుడు చొప్పున ఉన్నారు అన్నారు నాగాలాండ్ మణిపూర్ కాశ్మీర్ లాగా సైనిక నియంత్రణలోకి ఈ ప్రాంతాన్ని తీసుకుంటున్నారుఅన్నారు భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చినటువంటి స్వేచ్ఛ స్వతంత్రాలను హరించే విధంగా ముఖ్యంగా ఆదివాసుల జీవించే హక్కుని నిరాకరిస్తుంది అన్నారు భారత రాజ్యాంగం ద్వారా వారికి ఇచ్చినటువంటి హక్కులను అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కుతున్నారు అన్నారు తక్షణమే ఆపరేషన్ కగార్ ను




నిలుపుదల చేయాలని,అడివి ప్రాంతాల నెలకొల్పుతున్న సైనిక బేస్ క్యాంపులు ఎత్తివేయాలని, ఆదివాసుల జీవించే హక్కుని కాపాడాలని ఆదివాసీల హత్యలను ఆపాలని, ఎన్కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం దారుణ మారణ ఖండను మానుకోవాలని అన్నారు బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి బహిరంగ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి నక్సలైట్లు మావోయిస్టులు నిర్మూలిస్తామని రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడుఅన్నారు కోర్టులు కూడా సుమోటోగా కేసు తీసుకొని నమోదు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్తూ విధానాలకు నిరసనగా ఏప్రిల్ 8న జరిగే మహాధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు మేధావులు రచయితలు కవులు కళాకారులు ప్రజాస్వామిక వాదులు తో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమం కు హాజరై ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనకు ఎండగట్టాలని కోరారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ పి ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య బట్టు చైతన్య భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ ఈద్గాలో రంజాన్ వేడుకలు

**తొలి సమయం తొర్రూరు మార్చి 31**
తొర్రూరు మండల కేంద్రంలో ఈద్గానందు ముస్లింలు గత 30 రోజులుగా ఉపవాసాలు ఉండి రంజాన్ సందర్భంగా ప్రత్యేక నమాజులు చేసినారు ఇట్టి కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి ముస్లింలు మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు 2019 రమదాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పేద ముస్లింలకు పంపిణీ చేసేందుకు ఈ సంవత్సరం ఒక చీర, సల్వార్ కమీజ్, కుర్తా పైజామా, ఒక బ్యాగులతో కూడిన 4.50 లక్షల గిఫ్ట్ ప్యాకులను అందించింది. రమదాన్ నెలవంక. 'జకాత్' తో పాటు 'ఫిత్రా' దానానికి రమదాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడుపూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం దీన్ (ధర్మం) ఉద్భోదిస్తూవుంది. దీనినే 'ఫిత్రాదానం' అని పిలుస్తారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా .. పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రాదానంలో 50 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. పుణ్యం దక్కుతుందనే నమ్మకం ఉంది. దైవ ప్రవక్త ఫిత్రాధానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం – ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి ' అని మహమ్మద్? ప్రవక్త (ఆయనపై శాంతి శుభాలు కురియుగాక) సహాబి (సహచరులు) అబ్దుల్లా బిన్ మసూద్ తెలిపారు.ఈ విధంగా రమదాన్ నెల అంతా పవిత్ర కార్యక్రమాలతో ముగుస్తూనే" షవ్వాల్' ' నెలవంక ప్రత్యక్షమవుతుంది. ఈ నెలవంక దర్శనమిస్తేనే ముస్లిం సోదరులు ఉపవాసవ్ర తాన్ని విరమించి. మరుసటి రోజు "ఈదుల్ ఫితర్" పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో సంతోషానందాలతో





జరుపుకుంటారు. " షవ్వాల్' నెల మొదటి రోజున జరుపుకునే పండుగను ' ఈదుల్‌ఫితర్ ' అని అంటారు.

**ఇఫ్తార్ విందు ఈద్ ముబారక్**
నెల పొడుపుతో రమదాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినాన్ని "ఈద్ ఉల్ ఫితర్ " పండుగగా నిర్ణయిస్తారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో ఈద్గాలో బారులుతీరి పండుగ నమాజు చేస్తారు. కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వాతావరణమంతా ఆహ్లాదకరమవుతుంది. ధనిక, బీద తారతమ్యం లేక, సహృదయాలతో సద్భావనలతో ఆలింగనం చేసుకుంటారు. ద్వేషాలన్నీ సమసి ప్రేమపూరిత భావం ఇనుమడిస్తుంది. ప్రత్యేకంగా సేమ్యాతో చేసిన ఖీర్ తినిపించుకొని ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చే రమదాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. ఈ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకుంటారు. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమాజును ఊరిబయట నిర్ణీత ప్రదేశాలైన ఈద్‌గాహ్‌లలో చేస్తారు. అనంతరం ఒకరికొకరు ' ఈద్?ముబారక్(శుభాకాంక్షలు)చెప్పుకుంటారు.

**ఇఫ్తార్ విందు**
ఈ నెలలో జరిగే 'ఇఫ్తార్‌విందు'ల్లో ఆత్మీయత సహృద్భావాలు ప్రసుప్తమవుతాయి. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పథానికి ఇవి నిదర్శనం. ఈ విధంగా పవిత్ర ఆరాధనలకు ధార్మిక చింతనకూ, దైవభక్తికీ, క్రమశిక్షణకూ, దాతృత్వానికి రమదాను నెల ఆలవాలం అవుతుంది. మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి మహమ్మద్ ప్రవక్త (ఆయనపై శాంతి శుభాలు కురియుగాక

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం కొడకండ్ల మార్చి 31**
కొడకండ్ల మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..రంజాన్ అనేది శాంతికి, సహనానికి, సోదరభావానికి ప్రతీక. మతసౌహార్దం మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన విలువ. ఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని, సమాజంలోని ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని మనసారా ప్రార్థిస్తున్నాను. నా నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి నేను ఎప్పుడూ అండగా ఉంటాను."



**ఆసురఖాన, ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు.**
రంజాన్ పండుగను పురస్కరించుకుని కొడకండ్ల మండల కేంద్రంలో ఆసురఖాన అభివృద్ధికి రూ. 7 లక్షలు మరియు రామవరం గ్రామంలోని ఈద్గా అభివృద్ధికి రూ. 3 లక్షలు ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరు చేయడం జరిగింది. ఈ పనుల ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.. అభివృద్ధే నా లక్ష్యం. ముస్లిం సోదరులకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు నా వంతు కృషి చేస్తాను. రంజాన్ పండుగ సందర్భంగా ఆసురఖాన, ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాము." ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మతపెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## రంజాన్ ముబారక్ తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం రాయపర్తి మార్చి 31**
రాయపర్తి మండల కేంద్రంలో ముస్లిం సోదరులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు నెలరోజుల భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరసోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయి. తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోంది. ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## మనిషిలోని ద్వేష భావాన్ని, ఆధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్



**తొలి సమయం రాయపర్తి మార్చి 31**
తొర్రూరు మరియు రాయపర్తి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి వర్ధన్నపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మరియు మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన కుటుంబ ఆథిత్య విందులో పాల్గొన్నారు,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,పూల మాల లు,శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ఈరోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు,ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామ్రాస్యం వెలువరిస్తూ ఉంటాయాన్ని,తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు, కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మైనారిటీ సోదరులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**రైల్వే స్టేషన్ వద్ద అలయ్ బలయ్ కార్యక్రమం ఏర్పాటు**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం మార్చి 31**
ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని అన్నారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు జడ్పీ ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాల్ రావు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కోనేరు పూర్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఐఎన్టియూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కేకే శ్రీను, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, సుందర్ రాజ్, మసూద్, తలుగు అనిల్, పల్లపు వెంకటేశ్వర్లు, బాల పాసి, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ రోహిత్ రాజు

### పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం మార్చి 31**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ముందుగా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సై పనిచేస్తూ ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన సూరిశెట్టి శ్రీనివాసరావు ని ఎస్పీ ఘనంగా సత్కరించడం జరిగింది.పోలీస్ శాఖలో నిత్యం విధుల నిర్వహణలో ఉండే అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా వాటిని పరిష్కరించే విధంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన శ్రీనివాసరావు సేవలు మరువలేనివని అన్నారు.అనంతరం అశ్వరావుపేటలో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన రెహమాన్ మరియు అనారోగ్య సమస్యలతో వాలంటరీ రిటైర్మెంట్ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వజ్జ రామయ్య ని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని




అన్నారు.గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్పీ కి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### షెడ్యూల్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా ఇసుక అక్రమ తోలకాలను ఆపాలని


# మొక్కజొన్న విత్తన అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలి



**తొలి సమయం మద్రాద్రి కొత్తగూడెం జిల్లా/చర్ల మార్చి 31**
చర్ల మండలంలో అక్రమ ఇసుక తరలింపు ఆపాలని దానివల్ల రైతులకు పంటలకు పర్యావరణానికి జరిగే నష్టాలను అరికట్టాలని , మండలంలో బౌల జాతి కంపెనీలకు చెందిన మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కంపెనీల చట్టవేరుద్ద పోకోడలను అరికట్టాలని, భద్రాచలంలో భద్రాచలంలో ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా 6 అంతస్తుల భవనం కోలాటం వలన ఇద్దరు కార్మికులు చనిపోవడానికి కారణమైన బిల్డింగ్ ఓనర్ను, అందుకు తోడ్పడిన ప్రభుత్వ అధికారులపై ముఖ్యంగా గ్రామపంచాయతీ ఈవో పై కఠినంగా చర్యలు తీసుకోవాలని షెడ్యూల్ ప్రాంత చట్టాలు ఉల్లంఘించడంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి న్యాయం చేయాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే ఎల్లం వెంకటరావు కి ఫిర్యాదు పత్రం అందజేసి ఈ మూడు విషయాలను చర్చించడం జరిగింది. విషయాలపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యలపై కృషి చేస్తానని చెడు జరగకుండా కృషి చేస్తానని అవసరమైతే సమస్యల పరిష్కారంలో ప్రజలను మిమ్మల్ని భాగస్వామ్యులు చేస్తానని హామీ ఇచ్చారు ఈ ఫిర్యాదు చేసిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చర్చల రంగారెడ్డి జిల్లా నాయకురాలు జద్చర్ల కల్పన చర్ల పార్టీ మండల కార్యదర్శి పాలెం చొక్కయ. %ూణూఖ% మునిగేలా శివ ప్రశాంత్ భద్రాచలం డివిజన్ కార్యదర్శి, %ూణూఖ% అధ్యక్షుడు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# పుల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ చిలకల వెంకట నరసయ్య

**తొలిసమయం, ఇల్లందు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మార్చి 31.**
ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు, కీర్తిశేషులు, మాజీ ఎంపీపీ పల్లెబోయిన శంకర్, పల్లెబోయిన చంద్రం గారి మాతృమూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వగ్రామ మైన రఘునాథపాలెం మండలం బూడిద%శీ%పాడు గ్రామంలో మరణించడంతో మంగళవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మాతృమూర్తి చనిపోవడంతో వారి కుమారుడైన పల్లెబోయిన చంద్రం ను ఓదార్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రం గారి మాతృమూర్తి చనిపోవడం చాలా తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు



పల్లెబోయిన భారతి, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు చేతుల నాగేశ్వరరావు,కాకనబోయిన మధు, వాకధాని పుల్లారావు పల్లె బోయిన రవి అల్లిక అంజయ్య, పల్లెబోయిన పుల్లారావు,వాకదాని కోటేశ్వరరావు మొరిమేకల కోటయ్య, బండారు ప్రభాకర్, దేవరాజ్ శీలం పుల్లయ్య భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, చిర్ర శంకర్ కాకనబోయిన బోయిన సంగయ్య, పల్లెబోయిన చంద్రం పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థల దాహం తీర్చేందుకే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం

**తొలిసమయం, ఇల్లందు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మార్చి,31.**
హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో కార్పొరేట్ సంస్థల దాహం తీర్చేందుకే %ఎజఖ% భూముల వేలం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ అన్నారు.సోమవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో పి డి యస్ యూ ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పుతోందని తక్షణమే హెచ్ సి యూ భూముల వేలం వేయడాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు తమ భావప్రకటన, స్వేచ్ఛ ను ప్రకటించుకునే హక్కు లేకుండా గొంతు నొక్కుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివారం విశ్వవిద్యాలయంలోకి పోలీసులను పంపించి జేసిబి లతో భూమిని కబ్జా చేస్తుంటే అడ్డుకునేందుకు వెళ్లిన విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించడం దాడి చేయడం జరిగిందని ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులపై లేడీ కానిస్టేబుల్ లేకుండానే వాళ్లను బ్రాండ్లలో చూసి అసభ్యకరంగా పోలీసులు ప్రవర్తించారని అన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న పి డి యస్ యూ హెచ్ సి యూ అధ్యక్షుడు నాగరాజు ను స్టూడెంట్ యూనియన్ నాయకులను,ఇతర విద్యార్థి సంఘాల నాయకులను, విశ్వవిద్యాలయ విద్యార్థులను అరెస్టు చేస్తే మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు




తరలించడం హేయమైనా చర్య అని ఈ ఘటనను పి డి యస్ యూ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హెచ్ సి యూ భూముల కబ్జాను వెంటనే ఆపి వెనక్కి వెళ్లాలని లేనిపక్షంలో విద్యార్థులు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి,ఎ.పార్థసారథి, గంగాధర గణేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులకు రంజాన్

## శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ పెద్దలు

**తొలిసమయం, ఇల్లందు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మార్చి,31**
రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఈరోజు ఇల్లందు మండల మాజీ ఎంపీపీ నివాసం లో, వారికి వారి కుటుంబసభ్యులకు రంజాన్ పర్వదిన శు



భాకాంక్షలు తెలియజేసిన హనుమంతులపహాడ్ గ్రామపెద్దలు. ఇర్ప కాంతారావు, గడదాస్ వెంకటేశ్వర్లు, జక్కుల కృష్ణ, యమళ్లపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల నరేష్ మొదలగు వారు.

### కలిసి రంజాన్ వేడుకల్లో

# పాల్గొన్న కోరం కనకయ్య



**తొలిసమయం, ఇల్లందు. బాద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మార్చి, 31.**
రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు,ప్రార్థనలకు చివరి అంకమైన 'ఈద్–ఉల్–ఫితర్' సోదరభావం,సమానత్వం,సమైక్యతా స్ఫూర్తిని నింపే విధంగా ముస్లిం సోదర,సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన %మీూా% కోరం. రాష్ట్రానికి,ప్రజలకు అంతా మంచి జరగాలని ముస్లిం సోదరులతో కలిసి అల్లాను ప్రార్థించారు.. ముస్లిం మైనారిటీ వర్గానికి నాడు,నేడు,రేపు.. ఎప్పుడూ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంది అని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో గడపడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది అని %మీూా% కోరం కనకయ్య అన్నారు.ఈ పర్వదినం సందర్భంగా పట్టణంలో ముస్లిం కుటుంబాల నివాసానికి వెళ్లి, రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు ముస్లిం కుటుంబ సభ్యులు తమ అభిమాన నాయకుడు తమ నివాసానికి వచ్చిన సందర్భంగా ఘనంగా కోరం కనకయ్యను సత్కరించి ఆదిత్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, నియోజకవర్గ నాయకులు మండల రాము, కాకటి భార్గవ్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవలో ఎంతో ఆనందం : ఎమ్మె మహేందర్ కురుమ



**తొలిసమయం, కొత్తూరు, మార్చి 31 :**
కొత్తూరు మండలంలోని ఎస్బి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ నిర్మాణానికి ఈశ్వర మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మె మహేందర్ సహృదయంతో ముందుకు వచ్చి రూ.1 లక్ష రూపాయలు అందజేశారు. ఆలయ నిర్వహకులు ఆయన్ని పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ భగవంతుడి కార్యక్రమాలకు మనం ఎంత ఇచ్చిన తక్కువే భగవంతుడు మనకు ఇచ్చిన దాంట్లో కొంత మనం భగవంతుడి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడంలో ఎంతో సంతోషం ఉంటుందన్నారు. తన వంతు సహాయార్థంగా బీరప్ప ఆలయ నిర్మాణానికి పూజా కార్యక్రమాలకు లక్ష రూపాయలను అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కురుమ ఎమ్మె దర్శన్, సెల్ఓజి, బుడుగు శ్రీను, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెస్ సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ లు ఎమ్మె వెంకటయ్య, ఎమ్మె బాలరాజ్, ఎమ్మె నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, కడాల శ్రీశైలం, గౌరెల కాపరుల సంఘం అధ్యక్షుడు కుమ్మరిగూడెం శ్రీశైలం, ఎమ్మె నరసింహ, ఎమ్మె అజయ్, గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నరసింహ, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె ప్రవీణ్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

### డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని

# ఆవిష్కరించిన ఎంపీ ఈటల



**తొలి సమయం హైదరాబాద్ మార్చి 31:**
వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జే ఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని సోమవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం రాత్రి శామీర్ పేటలోని తన నివాసంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు పాత్రికేయులకు, తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. డబ్ల్యూ జే ఐ కృషిని అభినందించారు. డబ్ల్యూ జే ఐ చేపట్టే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాత్రికేయులకు,పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జూభయ్యా , ఉపాధ్యక్షుడు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలను గౌరవించాలి

ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

ప్రార్థనల అనంతరం అలైబలైలతో పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ



**తొలిసమయం, షాద్ నగర్ : మార్చి 31**

అన్ని మతాలను గౌరవించాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని గూడూరు, మక్తగూడ గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సోదరులకు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం,దాన ధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ వాజిత్ అలీ, సయ్యద్ హలీల్, సయ్యద్ ఖాదర్, సయ్యద్ హైమత్, సయ్యద్ అమీర్, సయ్యద్ ఫయోం, సయ్యద్ ఉమర్, సయ్యద్ హాఫీజ్, సయ్యద్ అజ్మత్ అలీ, ఇమ్రాన్, హలీం, అబ్దుల్ సలాం, మాజీ ఎంపిటి మోడీ దర్శన్, మాజీ సర్పంచ్ రవి నాయక్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ప్రముఖ మహిళా నక్సలైట్ ఎన్‌కౌంటర్

మావోయిస్టు అగ్రనేత రేణుక మృతి



**తొలి సమయం, హైదరాబాద్ మర్చి :**

ఛత్తీస్ గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది. దంతెవాడ బీజాపూర్ మావోయిస్టులు సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దంతెవాడ పోలీసులు ఇవాళ తెల్లవారుజామున ఆకస్మికంగా స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే వారికి మావోయిస్టులు తారసపడగా.. ఒక్కసారిగా పోలీసులు ఫైర్ ఓపెన్ చేశారు. దీంతో ఇరుపక్షాల మధ్య భీకరంగా ఎదురుకాల్పులకు కొనసాగాయి. ఈ ఎన్ కౌంటర్ మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక తీవ్రమైన బుల్లెట్ గాయాలతో స్పాట్లోనే ప్రాణాలు కోల్పోయింది. మిగతా దళ సభ్యులు పోలీసులు కళ్లుగప్పి అక్కడి నుంచి తప్పించుకున్నారు. ఈ మేరకు దంతెవాడ పోలీసులు రేణుక మృతదేహంతో పాటు తుపాకీ, మందుగుండు సామాగ్రి, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడించారు..

# అభివృద్ధి అంశాలపై పుస్తకం

**తొలి సమయం దంతాలపల్లి మార్చి 31**



దంతాలపల్లి మండలం బీర్ శెట్టి గూడెం గత నాలుగు సంవత్సరముల నుండి జరిగిన అభివృద్ధి అంశాలతో కూడిన పుస్తకం రాయడం జరిగినది ఈ పుస్తకానికి ముందుమాట వ్రాయించడానికి స్థానిక డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ కు పుస్తకాన్ని అందించడం జరిగినది.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్

**తొలి సమయం దంతాలపల్లి మార్చి 31**



డోర్నకల్ నియోజకవర్గం లో అన్ని రేషన్ దుకాణాలలో రేపు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉన్నందున మండల కేంద్రంలో ముఖ్య నాయకులు గ్రామాలలో కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ కోరారు.

# బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి లేకుంటే కాంగ్రేస్‌కు నష్టం

- బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరిన గిరిజన సంఘాల నాయకులు

ఢిల్లీ పెద్దలను కలిసిన వివరాలను వెల్లడించిన గిరిజన శక్తి - గిరిజన జేఏసీ నాయకులు

**తొలి సమయం హైదరాబాద్ మర్చి 31**



గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ మరియు గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ ప్రెస్ మీట్ లో గిరిజన శక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు 30లక్షల జనాభా కలిగిన బంజారాల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాము అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మాకు న్యాయం జరుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి నిలిచిన సామాజిక వర్గం లంబాడ సామాజిక వర్గం అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో అన్నీ సామాజిక వర్గాలకు సముచిత గౌరవమైన స్థానం ఇచ్చి బంజారా జాతికి మంత్రి పదవి ఇవ్వకపోతే బంజారా సమాజం కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు బంజారా జనాభా ఎక్కువున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు ఎక్కువ మంది గెలిచారని కావున పార్టీ పెద్దలు వాటిని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గ కూర్పు చేయాలనిఅన్నారు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శి కే, సి,వేణుగోపాల్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అలాగే డీకే శివకుమార్ పవన్ కేరా అలాగే అనేక పెద్దలను కలిసి వినతి పత్రం ఇచ్చి బంజారా జాతి చరిత్ర మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీతో ఉన్న సామాజికవర్గమని,ఆరోజు ఇందిరాగాంధీ బంజారాలకు రిజర్వేషన్ ఇచ్చారని అప్పటినుండి కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నామని ఎప్పటికీ కాంగ్రెస్ తోనే ఉంటామని మంత్రి పదవి ఇవ్వాలని కోరడం జరిగింది. అన్నారు. గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్. గిరిజన జేఏసీ ఛైర్మన్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ఇప్పటివరకు వినతి పత్రాలు మాత్రమే ఇవ్వడం జరిగింది అన్నారు ఇప్పటినుండి నిరసన కార్యక్రమాలు కూడా చేపడతామని,జిల్లాల వారీగా గిరిజన సంఘాలు ప్రతి జిల్లాలో రాష్ట్ర మంత్రులకు అలాగే డిసిసి అధ్యక్షులకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాలు ఇవ్వాలని,అలాగే జిల్లాల్లో మీడియా సమావేశాలు నిర్వహించాలని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టాలని బంజారాలు ఐక్యంగా ఆత్మ గౌరవానికి ప్రతికగా మంత్రివర్గంలో చోటు సంపాదించాలని కోరారు బంజారా జాతికి మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీకి చాలా నష్టం జరుగుతుందని గెలిచిన నలుగురు ఎమ్మెల్యేల్లో ఎవరికైనా పార్టీ విధేయతగా ఉన్నవారికి సీనియర్ గా ఉన్నవారికి అవకాశం ఇస్తే బంజారా జాతి ఎప్పటికీ కాంగ్రెస్ తోనే ఉంటుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్. బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, మద్దతుగా ఎంబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఐతరాజు అంబెందర్. మాదిగ యూత్ ఫోర్స్ అధ్యక్షులు కొండ్రపల్లి రమేష్. రాజు నాయక్. లచ్చు సాదు. నరేష్. శివ చౌహన్. శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన అందరికీ రాజీవ్ యువవికాసం అందజేయాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 31**

రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేసిన తర్వాత వాటిని తీసుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లలో ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, తమరి సూచనలు ప్రకారము హెల్ప్ డేస్ కార్యాలయంలో ఫిజికల్గా అప్లికేషన్లు అందుబాటులో ఉంచి తీసుకుంటామని అన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డి ఆర్ డి ఓ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీకర ఎన్కౌంటర్లో మరణించిన రేణుక అసలు ఎవరు..!






**తొలి సమయం హైదరాబాద్ డిస్క్ మార్చ్ 31**

(డీకేఎస్ జెడ్ సీఎం) గుమ్మడివెల్లి రేణుక అలియాస్ భాను అలియాస్ చైతే అలియాస్ సరస్వతి అలియాస్ దమయంతి ఎన్ కౌంటర్ లో మృతి. చెందారు అమెపై రూ. 45 లక్షలు రివార్డ్ (ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ. 25 లక్షలు మరియు తెలంగాణ ప్రభుత్వం రూ. 20 లక్షలు).ఉన్నాయి. దంతెవాడ మరియు బీజాపూర్ సరిహద్దు ప్రాంతాలలోని నెల్గోడ, ఇకెలి, బెల్నార్ గ్రామాల మధ్య ఉన్న అటవీ కొండలలో ఈ ఎన్కొంటర్ జరిగింది

**01 ఇన్సాస్**

రైఫిల్‌తో పాటు పేలుడు పదార్థాలు, ల్యాప్‌టాప్, నక్సల్ సాహిత్యం మరియు ఇతర రోజువారీ వినియోగ వస్తువులను జవాన్లు స్వాధీన పర్చుకున్నారు

**హెూదా:**

సెంట్రల్ రీజినల్ బ్యూరో (సి ఆర్ బి) ప్రెస్ టీం ఇన్‌చార్జ్, ఎడిటర్ ప్రభాత్ పత్రిక, డీకే ఎస్జెడ్ సిఎం)

**విద్యార్హత:- ఎల్‌ఎల్‌బి**

**నివాసి**

కడవెండి గ్రామం, దేవరుప్పుల, జనగామ జిల్లా, తెలంగాణ....

మహిళా మావోయిస్టు 1996లో నక్సల్ సంస్థలో చేరి ఆంధ్రప్రదేశ్‌లోని **SZCM** కృష్ణ అన్నతో కలిసి పనిచేసింది.

2003లో **DVCM**పదవికి పదోన్నతి పొందారు. 2006లో సౌత్ బస్తర్‌లో CCM దుల్లా దాదా అలియాస్ ఆనంద్‌తో కలిసి పనిచేశారు. 2013లో మాడ్ ప్రాంతానికి వచ్చి **SZCM** రామన్నతో కలిసి పనిచేశారు. 2020లో కరోనా కారణంగా రామన్న మరణించిన తర్వాత, **DKSZCM** సెంట్రల్ రీజినల్ బ్యూరో (%జ=దీ%) ప్రెస్ టీం ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. నక్సల్ సంస్థ తరపున పత్రికా ప్రకటనలను జారీ చేసేది మరియు ప్రభాత్, మహిళా మార్గం, అవామి జంగ్, పీపుల్స్ మార్చ్, పోడియారో పోల్లో, ఝుంకార్, సంఘర్షర్ మహిళా, పితురి, మిడంగూర్, భూమ్కల్ సందేశ్ వంటి వివిధ పత్రికలను ముద్రించి ప్రచురించేది. సోదరుడు **SZCM GVK** ప్రసాద్ అలియాస్ సుఖ్‌దేవ్ అలియాస్ గుడ్సా ఉసేండి 2014 సంవత్సరంలో తెలంగాణలో లొంగిపోయాడు. 2005లో సెంట్రల్ కమిటీ సభ్యుడు **(CCM)** శంకమురి అప్పారావు అలియాస్ రవితో వివాహం జరిగింది, అతను 2010 నల్లమల ఎన్ కౌంటర్ (ఆంధ్రప్రదేశ్)లో మరణించాడు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101